క్లుప్తంగా

ఫ్రీజర్ అందజేత



వర్ధన్నపేట : మండలంలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన ఉపాసి సంపత్ తన తల్లిదండ్రులు అమృతమ్మ–రాజయ్యల జ్ఞాపకార్థం మంగళవారం ఫ్రీజర్ బాక్స్‌ను అదే గ్రామానికి అందజేశారు. ఎవరైనా మృతి చెందితే వారి డెడ్ బాడీలను భద్రపరిచేందుకు ఫ్రీజర్ అవసరాన్ని గుర్తించి అందజేసినట్లు తెలిపారు. కొడగాని రాజేష్‌ఖన్నా, స్వామిరాయుడు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని రాజపల్లికి చెందిన శతాధిక వృద్ధురాలు భూస కట్టమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. కాగా కట్టమ్మ చిత్రపటానికి మంగళవారం మెపా రాష్ట్ర అధ్యక్షుడు పులి దేవేందర్ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సాయం అందజేసి, పరామర్శించారు. మెపా రాష్ట్ర కార్యదర్శులు సింగారపు రామకృష్ణ, దండు చిరంజీవి, జిల్లా అధ్యక్షుడు తాళ్ల రవీందర్, రాజపల్లి కులపెద్దలు పాల్గొన్నారు.

పెళ్లి ఖర్చులకు..



గీసుకొండ : మండల కేంద్రానికి చెందిన ఎనబోతుల రాధిక–రమేష్ దంపతుల కూతురు వర్ష(అనుశ్రీ) వివాహం నిశ్చయమైంది. వర్ష పెళ్లి ఖర్చు నిమిత్తం స్టేట్ బ్యాంకు రిటైర్డ్ మేనేజర్ పెగళ్లపాటి లక్ష్మీనారాయణ–గీత దంపతులు మంగళవారం రూ.5 వేల నగదు అందించి ఔదార్యం చాటారు.

కరాటేతో ఆత్మరక్షణ



వర్ధన్నపేట/పర్వతగిరి/రాయపర్తి : ఆత్మరక్షణకు కరాటే దోహదపడుతుందని కరాటే మాస్టర్ చిన్నాల కుమారస్వామి అన్నారు. మండలంలోని ల్యాబర్తి ప్రభుత్వ పాఠశాల, పర్వతగిరి మండలంలోని అన్నారం ఎంపీయూపీఎస్, రాయపర్తి మండలంలోని తిర్మలాయపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం సమగ్ర శిక్ష, రాణి లక్ష్మీబాయి ఆత్మరక్షణ(సెల్ఫ్ ప్రొటెక్షన్)లో భాగంగా విద్యార్థులకు కరాటే శిక్షణ ప్రారంభించారు.

పెండింగ్ స్కాలర్ షిప్‌లు విడుదల చేయాలి



నర్సంపేట రూరల్ : పెండింగ్ స్కాలర్ షిప్‌లను వెంటనే విడుదల చేయాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ అన్నారు. మంగళవారం నర్సంపేటలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. మూడేళ్లుగా రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు రీయింబర్స్‌మెంట్స్ రాక డిగ్రీ, పీజీ, బీఈడీ, బీటెక్, బీఫార్మసీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యార్థినులు కావ్య, రచన, రమ్య, భాగ్యశ్రీ, భవిత, సుజాత, ప్రశాంతి పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా



వర్ధన్నపేట : వర్ధన్నపేట పట్టణ పరిధిలోని భవానికుంట తండా సమీపంలో మంగళవారం జాతీయ రహదారిపై గడ్డి కట్టల లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ కట్టలు ఒక్కసారిగా పక్కకు ఒరగడంతో బోల్తా పడింది. రోడ్డుపై గడ్డి కట్టలు పడడంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. కాగా ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. వెంటనే రహదారిపై పడిన కట్టలను తొలగించడంతో వాహనాల రాకపోకలు యథావిధిగా కొనసాగాయి.

పాపన్న విగ్రహాలు ఏర్పాటు చేయాలి

రాయపర్తి : ఊరూరా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని, గీత కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి మేరుగు వీరస్వామిగౌడ్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కొండూరులో కల్లుగీత కార్మిక సంఘం గ్రామ అధ్యక్షుడు పులి సోమయ్యగౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక జెండా ఆవిష్కరించారు.

సన్నరకాలకే బోనస్

- కొనుగోలు కేంద్రాల్లో ఫ్లెక్సీల ఏర్పాటు
- 33 రకాలకే రూ.500 బోనస్
- 60వేల బస్తాల ధాన్యం కొనుగోళ్లు



ఫ్లెక్సీలను ఏర్పాటు చేస్తున్న సొసైటీ అధికారులు (ఫైల్)



సన్న రకాలను తెలిపే ఫ్లెక్సీ

ఖానాపురం : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్నాలకే బోనస్ ఇస్తామని ప్రకటించింది. దీంతో రైతులు అధిక సంఖ్యలో సన్నం రకం వరినే సాగు చేశారు. జిల్లాలో పాకాల ధాన్యాగార కేంద్రంగా గుర్తింపు పొందింది. పాకాల ఆయకట్టులో 29,500 ఎకరాల్లో వివిధ రకాల సన్నాలను సాగు చేశారు. ఇప్పటికే ఆయకట్టు పరిధిలో వరి పంటలు కోతలు పూర్తయ్యాయి. యంత్రాలతో కోతలు పూర్తి చేయడంతో రైతుల వద్ద ధాన్యాన్ని కొనుగోలు చేయడానికి సొసైటీ అధికారులు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. వీటితో పాటు పలు రైతుసంఘాల ఆధ్వర్యంలోనూ కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోళ్లు చేపడుతున్నారు. ఈ క్రమంలో ఏఏ రకాలకు ప్రభుత్వం బోనస్ ధర ఇస్తుందో సూచిక బోర్డులను ఏర్పాటు చేస్తున్నారు. అధికారులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీల్లో ఉండే వాటికి మాత్రమే బోనస్ వర్తిస్తుందని చెబుతున్నారు.ఖానాపురం సొసైటీ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు 60 వేల బస్తాల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు అధికారులు తెలిపారు.

రూ.500 బోనస్ వీటికే..

బోనస్ వర్తించే రకాలను రైతులకు తెలిసే విధంగా కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులు ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. 33 రకాల్లో సిద్ది(డబ్ల్యూజీఎల్-44), కంపాసాగర్ వరి-1(కేపీఎస్ 2874), సాంబమసూరి(బీపీటీ-5204), జగిత్యాల వరి-3(జేజీఎల్-27356), జగిత్యాల వరి-2(జేజీఎల్-28545), వరంగల్ సాంబ (డబ్ల్యూజీఎల్-14), వరంగల్ సన్నాలు (డబ్ల్యూజీఎల్-32100), జగిత్యాల మసూరి(జేజీఎల్-11470), పొలాస ప్రభ(జేజీఎల్-384), కృష్ణ (ఆర్ఎన్ఆర్-2458), మానేరు సోనా(ఆర్ఎన్ఆర్-3828), తెలంగాణ సోనా(ఆర్ఎన్ఆర్-15048), వరంగల్ రవి-1119, కూనారం వరి-2(కేఎస్ఎం-1638), వరంగల్ వరి-2 (డబ్ల్యూజీఎల్-962), రాజేంద్రనగర్ వరి-4(ఆర్ఎన్ఆర్ -21278), కూనారం వరి-1(కేఎస్ఎం-733), జగిత్యాల సన్నాలు(జేజీఎల్-1798), జగిత్యాల సాంబ(జేజీఎల్-3844), కరీంనగర్ సాంబ (జేజీఎల్-3855), అంజన (జేజీఎల్-1118), నెల్లూరి మసూర (ఎన్ఎల్ఆర్-34449), ప్రత్యుమ్నా (జేజీఎల్-17004), సుగంధ సాంబ(ఆర్ఎన్ఆర్-2456), శోభిని(ఆర్ఎన్ఆర్-2354), సోమనాథ్ (డబ్ల్యూజీఎల్-347), ఆర్ఎన్ఆర్-31479(పీఆర్సీ), కేపీఎస్6251(పీఆర్సీ), జే జీ ఎ ల్ 33124(పీఆర్సీ), హెచ్ఎంటీ సోనా, మా రు టే రు సాంబ(ఎంటీయూ-1224), మారుటే రు మసూరి(ఎంటీయూ-1262), ఎంటీయూ -1271లతో కూడిన వాటికి మాత్రమే బోనస్ లభించనుంది.

ఆశ వర్కర్లపై లాఠీచార్జ్ అమానుషం

- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



మాట్లాడుతున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట : తమ సమస్యలను ప్రభుత్వానికి విన్నవించే ప్రయత్నం చేసిన ఆశ వర్కర్లపై దాడులు చేస్తారా? అని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రశ్నించారు. ఈ సందర్భంగా మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నెలకు రూ.18వేల వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఆశ వర్కర్లు సోమవారం మెడికల్ అండ్ హెల్త్ డైరెక్టర్ కార్యాలయం ఎదుట శాంతియుతంగా నిరసన చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులు మహిళలు అని చూడకుండా వారిపై లాఠీ చార్జ్ చేసి అమానుషంగా ప్రవర్తించడాన్ని పెద్ది ఖండించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆశ వర్కర్లను గుర్తించి రూ.1,500 ఉన్న వేతనాన్ని రూ.10వేలకు పెంచిందని గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే పీఆర్సీలో జీతం పెరిగే విధంగా కేసీఆర్ ప్రభుత్వం చర్యలు తీసుకుంటే రేవంత్ ప్రభుత్వం వారితో సర్వేల పేరుతో వెట్టి చాకిరి చేయించుకుంటూ డబ్బులు ఇవ్వడం లేదని విమర్శించారు. ఆశ వర్కర్లు ఎవరు అధైర్య పడొద్దని వారికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మనోధైర్యం కల్పించారు.

ఆశ కార్యకర్తల ముందస్తు అరెస్ట్

ఖానాపురం : ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్‌లో చేపట్టిన ధర్నాకు తరలకుండా ఎస్సై రఘుపతి ఆధ్వర్యంలో ముందస్తుగా మంగళవారం అరెస్ట్ చేశారు. ఈ మేరకు ఉదయం స్టేషన్‌కు తీసుకెళ్లి అనంతరం వదిలేశారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్తల మండల అధ్యక్షురాలు తడుగుల సంధ్య, సుమలత, విజయ, పద్మ, దేవేంద్ర, సుజాత, వెంకటమ్మ,తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్లకు వరాలు.. పేదలపై భారాలు

- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు రమేశ్



సమావేశంలో మాట్లాడుతున్న రమేశ్

నర్సంపేట : కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు వరాలు కురిపిస్తూ.. పేదలపై అధిక భారాలు మోపుతోందని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పంజాల రమేశ్ ఆరోపించారు. మంగళవారం పట్టణంలోని సీపీఐ కాలనీలో యాకూబ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేశ్ మాట్లాడుతూ..దేశ సంపదను బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు ధారాదత్తం చేస్తోందని ఆయన విమర్శించారు. వందేళ్లు పూర్తయినా సందర్భంగా సీపీఐ శతజయంతి ఉత్సవాలను గ్రామగ్రామాన ఎర్ర జెండాలు ఎగురవేసి పండుగ చేయాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసాను వెంటనే విడుదల చేసి రైతులను ఆదుకోవాలన్నారు.ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ చేసి నిరుద్యోగులకు ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి నిలబెట్టుకోవాలని పేర్కొన్నారు. సీపీఐ పోరాటాలు చేయడం వల్లే కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ వచ్చిందన్నారు. మిగతా హామీలు అమలు చేసేంత వరకు సీపీఐ పోరాడుతూనే ఉంటుందని ఆయన వివరించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గుంపెల్లి మునీశ్వర్, అక్కపెల్లి రమేశ్, గడ్డం యాకయ్య, నాయకులు ఇల్లందుల సాంబయ్య, వడ్లకొండ స్వామి, పిట్టల సతీష్, సింగారపు శైలజ, మమత పాల్గొన్నారు.

ధాన్యంలో తేమశాతాన్ని పరీక్షించాలి

- జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ



తేమ శాతాన్ని పరీక్షిస్తున్న డీఏఓ అనురాధ

దుగ్గొండి: ధాన్యంలో తేమశాతం పరీక్షించిన అనంతరమే కొనుగోలు చేసేందుకు టోకెన్లు జారీ చేయాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి అనురాధ ఏఈఓలకు సూచించారు. మండలంలోని ముద్దునూరు, మైసంపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె మంగళవారం సందర్శించారు. రైతులు తీసుకొవచ్చిన ధాన్యాన్ని స్వయంగా పరిశీలించి తేమశాతాన్ని లెక్కించారు. అనంతరం మాట్లాడారు.అధిక ధాన్యం తూకం వేస్తే కొనుగోలు కేంద్రాల నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు. అదేవిధంగా మండలంలోని శివాజీనగర్, రేకంపల్లి, బంతి తోటలను డీఏఓ అనురాధ పరిశీలించారు. ఏఓ మాధవి, ఏఈఓలు హనుమంతు, వైజయంతి, విజయ్‌నాయక్, రాజేశ్, రైతులు మోహన్, విజేందర్ పాల్గొన్నారు.

నిర్లక్ష్యం వీడి పనులు చేపట్టండి

- డీఆర్‌డీఓ కౌసల్యాదేవి



ఏపీఓ వెంకట్‌నారాయణపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న డీఆర్‌డీఓ కౌసల్యాదేవి

నల్లబెల్లి: నర్సరీల్లో మొక్కలు నాటే ప్రక్రియను వేగవంతం చేయాలని పదేపదే చెప్పినా పట్టించుకోవడంలేదు.. నిర్లక్ష్యం వీడి పనులు చేపట్టాలని డీఆర్‌డీఓ కౌసల్యాదేవి అన్నారు. మండల కేంద్రం, అర్శనపల్లి, రంగాపురం గ్రామాల్లోని వనమహోత్సవం నర్సరీలను ఏపీడీ రేణుకతో కలిసి మంగళవారం ఆమె సందర్శించారు. నల్లబెల్లి నర్సరీలో బ్యాగుల్లో మట్టినింపే ప్రక్రియ పూర్తి చేయకపోవడాన్ని గుర్తించి ఏపీఓ వెంకట్‌నారాయణను ప్రశ్నించారు. ఎందుకు పూర్తి చేయడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎర్రమట్టిలో ఇసుక, కోకోపిట్, సేంద్రియ ఎరువు కలిపి బ్యాగులు నింపే పనులు మూడు రోజుల్లో పూర్తిచేయాలని ఆదేశించారు. లేనిచో చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈత, తాటి, మునగ, ఔషధం, నీడ, పండ్లు, పూల మొక్కలు పెంచాలని, నల్లబెల్లి నర్సరీలో ఏపుగా పెరుగుతున్న కోనోకార్పస్ మొక్కలు తొలగించాలని సూచించారు. డీఆర్‌డీఓ వెంట ఈసీ రాజు, టీఏ సాయికుమార్, ఫీల్డ్‌అసిస్టెంట్ మధు ఉన్నారు.

బూత్ కమిటీలను పూర్తి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రాణాప్రతాప్‌రెడ్డి

నర్సంపేట : బీజేపీ బూత్ కమిటీలను 15వ తేదీలోగా పూర్తి చేయాలని జిల్లా రిటర్నింగ్ ఆఫీసర్ వేముల నరేందర్‌రావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణాప్రతాప్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు పట్టణంలోని వాసవీ కల్యాణ మండపంలో మంగళవారం భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికల పర్వం–2024 జిల్లా కో రిటర్నింగ్ ఆఫీసర్ రాధాకృష్ణ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట కాంటెస్ట్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహారావు, ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, సభ్యత్వ ఇన్‌చార్జ్ ఎరుకల రఘునారెడ్డి, గడ్డల కుమార్, గడ్డం ఆంజనేయులు, శ్యామ్, కట్ల రామచంద్రారెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

కమిటీల ఎన్నిక



ఎన్నిక పత్రం అందజేస్తున్న భిక్షపతి

నర్సంపేట : బ్యాండు వాయిద్యా కళాకారుల మండల కమిటీని మంగళవారం నర్సంపేటలో జిల్లా హడాఫ్ కమిటీ కన్వీనర్ దొడ్డపల్లి భిక్షపతి ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మడిపెద్ద రాములు, ఉపాధ్యక్షుడిగా జన్ను బాబు, ప్రధాన కార్యదర్శిగా నాగవెల్లి రమేష్, సహాయ కార్యదర్శిగా కొయ్యల కట్టయ్య, కోశాధికారిగా కొయ్యల బహారి, కమిటీ సభ్యులుగా చిన్న రవి, పెద్ద రవి, పెద్ద రఫీ, చిన్న రఫీ, కుక్కమూడి యోషోబు, ఎండీ.రహీంలను ఎన్నుకున్నారు.

ముదిరాజ్‌సంఘం మండల అధ్యక్షుడిగా రాజు



రావుల రాజు, మండల అధ్యక్షుడు, పర్వతగిరి

పర్వతగిరి : మండల కేంద్రంలోని పెద్దమ్మతల్లి గుడి ఆవరణలో ముదిరాజ్ మహాసభ మండల, మహిళా, యూత్ కమిటీలను జిల్లా అధ్యక్షుడు పొన్నం మొగిలి, ప్రధాన కార్యదర్శి నీరటి సదానందం ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా రావుల రాజు, ఉపాధ్యక్షులుగా అల్లాడి ఎల్లస్వామి, దేవేందర్, ప్రధాన కార్యదర్శిగా గుర్రం యాదగిరి, సహాయ కార్యదర్శిగా పులిగుజ్జ రాజు, కోశాధికారిగా ముద్రబోయిన యాకయ్య, కార్యవర్గ సభ్యులుగా అలువాల కుమారస్వామి, దేవేందర్, అంబటి కుమార్, యాకన్న, మండల యూత్ కమిటీ అధ్యక్షుడిగా పిట్టల రాజు, ఉపాధ్యక్షుడిగా అశోక్, కార్యదర్శిగా రాకేష్, కోశాధికారి రమేష్, సహాయ కార్యదర్శిగా కృష్ణ, మండల మహిళా విభాగం అధ్యక్షురాలిగా బాషబోయిన మాధవి, ఉపాధ్యక్షురాలిగా బోనగిరి రాణి, ప్రధాన కార్యదర్శిగా పాక రోజారాణి, సహాయ కార్యదర్శిగా గోదారి యాకలక్ష్మి, కోశాధికారిగా కొమురమ్మలను ఎన్నుకున్నారు.

జీపీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న జీపీ కార్యదర్శులు

గీసుకొండ : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శులు మంగళవారం ఎంపీడీఓ కృష్ణవేణికి వినతిపత్రం సమర్పించారు. అనేక రకాల ప్రభుత్వ పనులు, సర్వేల బాధ్యతలను నిర్వహిస్తున్న తమకు కొన్ని మినహాయింపులు, రక్షణ కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్క్యులర్ ద్వారా తమకు పనుల విషయమై ఆదేశాలు జారీ చేయాలని, సెలవు దినాల్లో మినహాయింపు ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో పెద్ద పంచాయతీల కార్యదర్శులకు ఎక్కువ సమయం ఇవ్వాలని, లబ్ధిదారుల ఎంపికను ఇందిరమ్మ గ్రామ కమిటీకి అప్పగించాలని, ప్రమోషన్లు, ఇతర సర్వీసు సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు.

తెలంగాణ తల్లి విగ్రహానికి పాలాభిషేకం



చెన్నారావుపేట: పాలాభిషేకం చేస్తున్న నాయకులు



నల్లబెల్లిలో..

చెన్నారావుపేట/వర్ధన్నపేట/రాయపర్తి/నల్లబెల్లి: బీఆర్ఎస్ వర్కింగ్ రాష్ట్ర ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ శ్రేణులు జిల్లా వ్యాప్తంగా తెలంగాణ తల్లి విగ్రహాలు, చిత్రపటాలకు మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి విగ్రహ రూపు రేఖలు మార్చడం సరికాదని అన్నారు.

సన్మానం

వర్ధన్నపేట : ప్రజా కవి జయరాజ్‌ను మండలంలోని నల్లబెల్లికి చెందిన జాతీయ యువజన అవార్డు గ్రహీత జక్కి శ్రీకాంత్ శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ..తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏడాది పాలనలో కళాకారులను, ఉద్యమకారులను, గాయకులను గౌరవించడం ఆనందంగా ఉందన్నారు.

మంజులను కలిసిన నాయకులు

ఖానాపురం : మండలంలోని బుధరావుపేటకు చెందిన మావోయిస్టు కోడి మంజుల ఇటీవల సీపీ ఎదుట లొంగిపోయారు. రెండ్రోజుల క్రితం స్వ గ్రామానికి చేరుకోవడంతో మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, మాజీ సర్పంచ్ కాస ప్రవీణ్‌కుమార్‌లతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు మంగళవారం ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఘనంగా అయ్యప్ప దివ్యపడి పూజ



నర్సంపేట: పూజలు చేస్తున్న అర్చకులు, భక్తులు



పర్వతగిరి: పడిపూజలో పాల్గొన్న దయాకర్‌రావు

నర్సంపేట : పట్టణంలోని శ్రీధర్మశాస్త అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం రాత్రి ఆలయ చైర్మన్ మాధవశంకర్‌గుప్తా ఆధ్వర్యంలో దివ్య పడి పూజ, పుష్పాభిషేకం నిర్వహించారు. దాతలు తొగరు శ్రీలతనరేందర్‌రెడ్డి, కోట సత్యవతిశ్రీనివాస్, శానగొండ సాయిసాకేత్, పద్మజాకర్ణాకర్, పదో వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్, వాసవీ ఫ్రెండ్ అసోసియేషన్ నర్సంపేట, ఆలయ గురుస్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు.108పుష్ప గంపలతో గర్భగుడి అయ్యప్పస్వామి పంచలోహ విగ్రహానికి పుష్పాభిషేకం, పడి పూజ చేశారు. మంగళవారం దాతలు పెరుమాండ్ల మానసశ్రీధర్‌రెడ్డి, కంది పద్మావతికొమురారెడ్డి, శశంకర్‌రెడ్డి, కొంచెం లావణ్యకృష్ణమూర్తిలు పూజలు నిర్వహించి అన్నదానం చేశారు.

పర్వతగిరి : కల్లెడ గ్రామంలోని ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో మంగళవారం అయ్యప్ప స్వామి మహా పడిపూజ నిర్వహించారు. ఈ మహా పడి పూజ కార్యక్రమానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అయ్యప్ప మాలధారులు తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట: క్రీడలను ప్రారంభిస్తున్న రాజేష్‌ఖన్నా



పర్వతగిరి: క్రీడాకారులతో అధికారులు తదితరులు



సంగెం: క్రీడలను ప్రారంభిస్తున్న అధికారులు



క్రీడలతో శారీరక, మానసికోల్లాసం

క్రీడలు శారీరక, మానసికోల్లాసాన్ని పెంపొందిస్తాయని పలువురు అధికారులు తెలిపారు. ఈ మేరకు మండల స్థాయి సీఎం కప్–2024 క్రీడలను ఆయా మండలాల్లో మంగళవారం ప్రారంభించారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, క్రీడలను నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సీఎం కప్ క్రీడోత్సవాలు మండల స్థాయిలో రెండు రోజుల పాటు కొనసాగుతాయని, క్రీడల్లో ఎంపికైన వారు జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు, ఇతర రంగాలపై ఆసక్తి చూపి అనుకున్న లక్ష్యాలను అధిగమించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఆయా కార్యక్రమాల్లో మండలాల స్పెషల్ ఆఫీసర్లు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎస్సైలు, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, పీఈటీలు, వివిధ గ్రామాల క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



చెన్నారావుపేట: విద్యార్థులతో కబడ్డీ ఆడుతున్న ఎస్సై రాజేష్‌రెడ్డి



నెక్కొండ: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్



చెన్నారావుపేట: జెండా ఆవిష్కరించి క్రీడలను ప్రారంభిస్తున్న మండల స్పెషల్ ఆఫీసర్ బాలకృష్ణ



గీసుకొండ: పరిచయం చేసుకుంటున్న మండల స్పెషల్ ఆఫీసర్ సురేశ్, ఎంపీడీఓ కృష్ణవేణి



నల్లబెల్లి: మాట్లాడుతున్న గోవిందరాజన్



ఖానాపురంలో.. ఎంపీఓ సునీల్‌కుమార్

విద్యార్థులకు పండ్ల పంపిణీ



నెక్కొండ : మానవ హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత అని నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ చిల్డ్రన్స్ ఎంపవర్‌మెంట్ ఆర్గనైజేషన్ నియోజక వర్గ అధ్యక్షుడు బొమ్మెర యాలాద్రి అన్నారు. అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని తెలంగాణ గురుకుల పాఠశాల (బాలికల) విద్యార్థులకు సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రిన్సిపాల్ మమత, సంస్థ ఈసీ మెంబర్ హైమ, ప్రతినిధులు శంకర్, రాజు, ఉపాధ్యాయులు ప్రతిభ, సంధ్య, క్రాంతి, భవాని, నాగమణి, రజిత, విద్యార్థులు పాల్గొన్నారు.